బంజారాహిల్స్‌లో కారు బీభత్సం

ముగ్గురు యువకుల పరిస్థితి విషమం

హైదరాబాద్, జూన్ 14,ప్రభాతవార్త: నగరంలోని బంజారాహిల్స్ లో ఓకారు బీభత్సం సృష్టించింది. బుధవారం తెల్లవారుజామున బంజారాహిల్స్ లోని స్టడీ సర్కిల్ వద్ద వేగంగా దూసించిన కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారును సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు.

గృహ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ అందించాలి

హైదరాబాద్, జూన్ 14,ప్రభాతవార్త: గృహకార్మికులు (ఇళ్లలో పనిచేసే వాళ్లు) సామాజిక భద్రత కరువైందని వారికి ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించడంతోపాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ఇండ్లు కేటాయించాలని తెలంగాణ గృహకార్మికుల యూనియన్ డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ సెక్రటరీ వి.మంజుల మాట్లాడుతూ జూన్ 16న అంతర్జాతీయ గృహకార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్‌లోని ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని దాదాపు 10మంది కార్మికులతో తమ యూనియన్ కొనసాగుతుందన్నారు. బ్రదర్ వర్గీస్ తెఖేనాథ్ మాట్లాడుతూ చాలా మంది గృహకార్మికులు కనీస వేతనం కంటే తక్కువ వేతనాలు అందుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మజాషా, లార్డ్‌మేరీ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త

ప్రైవేట్ బడి.. అంతులేని దోపిడీ

ఇంజనీరింగ్ చదువులకంటే ఎల్‌కెజీకే ఎక్కువ

నర్సరీ, ఎల్‌కెజీ చదువులకే లక్షల్లో ఫీజు

ధనార్జనే ధ్యేయంగా విద్యావ్యాపారం

స్కూల్ యాజమాన్యాల్లో రాజకీయ నాయకులే అధికం

అన్నీ తెలిసినా చూసిచూడనట్లుగా ఉన్నతాధికారులు



హైదరాబాద్,జూన్ 14,ప్రభాతవార్త: ప్రపంచాన్ని మార్చే బలమైన ఆయుధం విద్య అని, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షులు నెల్సన్ మండేలా చెప్పిన ఈమాట అక్షర సత్యం అవుతుంది. కానీ అలాంటి ఆయుధం ప్రైవేట్ విద్యాసంస్థల చేతుల్లో బందీ అయిపోయింది. ప్రైవేట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్నాయి. నిబంధనలకు నీళ్లొదులుతూ విద్యను ఎరగా చూపుతూ అందినకాడికి దండుకుంటున్నారు. విద్యార్థుల ఫీజులు ఇంజినీరింగ్ కంటే ఎల్‌కెజీకే ఎక్కువగా ఉన్నాయంటే ఏమేరకు దోచుకుంటున్నారో అర్థం చేసుకో వచ్చు. ఫీజుల వివరాలు నోటిష్ బోర్డులో తప్పని సరిగా పెట్టాలన్న నిబంధన కూడా పట్టించుకోవడం లేదు. అలాగే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని తల్లిదండ్రులు కోరుతున్నా.. విద్యాధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని పోతున్నారు. ఎందుకంటే యాజామాన్యులు ఎక్కువగా రాజకీయ నేతలు ఉండటం ఏదైనా మాట్లాడితే తమజాబ్‌కు ఏమైనా ముప్పుఉంటుందనే భయంతో అన్నీతెలిసినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యాపారం ప్రస్తుతం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా చేయాలనే తల్లిదండ్రుల నమ్మకాన్ని యాజమాన్యాలు సొమ్ముచేసుకుంటున్నాయి.

నర్సరీ, ఎల్‌కెజీకే లక్షలు.. ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ల నర్సరీ ఎల్‌కజీ చదువులకు రూ.లక్షల్లో ఫీజులు గుంజుతున్నారు. అడిగే వారు ఎవరూ లేకపోవడంతో మేనేజ్‌మెంట్ ప్రైమరీ క్లాసులకు ఇంజనీరింగ్‌కు మించి ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అడ్మిషన్ రూపంలో కూడా 5 నుంచి 10వేలు వసూలు చేస్తున్నారు. అలాగే ఏటా 25నుంచి 30శాతం ఫీజులు పెంచుతున్నారు.

నిబంధనలు ఏం చెబుతున్నాయ్ .. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏస్కూలైనా ఐదుశాతం లాభాలకు మించి పొందడానికి వీల్లేదు. స్కూల్ ఏర్పాటు చేసే సమయంలోనే ఎలాంటి లాభపేక్ష లేకుండా సామాజిక సేవే లక్ష్యంగా స్కూల్ స్థాపిస్తున్నట్లు అఫిడవిట్ సమర్పిస్తారు. విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులో 50శాతం వేతనాలు ఉపాధ్యాయుల వేతనాలకు కేటాయించాలన్న నిబంధన ఉంటుంది. ఏఒక్క యాజమాన్యం కూడా 20శాతానికి వెచ్చించడం లేదు. పైగా విద్యార్థుల నుంచి ఏటా 25 నుంచి 30శాతం ఫీజు అధికంగా వసూలు చేస్తున్నారు. వాస్తవానికి ఫీజులు పెంచాలం టే జోవో 42ప్రకారం జిల్లా ఫీజుల క్రమబద్ధీ కరణ కమిటీ అనుమతి తీసుకోవాలి. కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏటా 25 నుంచి 30శాతం ఫీజులు పెంచడం గమనార్హం.

ఆటకెక్కిన తిరుపతిరావు కమిటీ సిఫార్సులు.. ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలు ఫీజుల పెంపుపై ప్రభుత్వం 2016లో ఉస్మానియా యూనివర్సిటీ మీజీ విసి ప్రొఫెసర్ తిరుమలరావు నేతృత్వంలో ఓ కమిటీ వేసింది. మౌలిక సదుపాయాలు, విద్యాబోధన ఆధారంగా ఆయా పాఠశాలలను ఎ.బి.సిగ్రేడ్‌లుగా విభజించి 2017లో కమిటీ నివేదిక సమర్పించింది. పెరుగుతున్న నిర్వాహణ ఖర్చుల మేరకు ఏటా 10 శాతం ఫీజు పెంచుకోవచ్చునని సూచించింది. దీంతో కార్పొరేట్ యాజమాన్యాలకు ఇది మింగుడు పకడక కోర్టును ఆశ్రయించి కమిటీ సూచనల అమలు ఆదేశాలను నిలుపుదల చేయించి అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నాయి.

నగరంలో ఐటి దాడుల కలకలం

దిల్‌సుక్‌నగర్ జెసి బ్రదర్స్ షోరూంలో ఐటి అధికారుల తనిఖీలు

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నివాసంలోను..

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నివాసం

మలక్‌పేట, ఎల్.బి.నగర్, జూన్ 14 ప్రభాతవార్త: దిల్‌సుక్‌నగర్ జెసి బ్రదర్స్ షోరూంలో ఐటి అధికారులు తనిఖీలు చేపట్టారు. దిల్‌సుక్ నగర్‌లోని జెసి బ్రదర్స్ ది ఫ్యామిలీ షాపింగ్ మాల్‌లో బుధవారం ఉదయం నుండి ఐటి అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. షోరూంలోని సిబ్బంది అందరినీ బయటకు పంపించి సుమారు 10 మంది ఐటి అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అధికారులు షోరూంలోపలికి ఎవ్వరినీ అనుమతించలేదు. సెంట్రల్ పోలీసు బలగాలు బందోబస్తు చేస్తున్నారు. వ్యాపార లావాదేవీలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

ఎల్.బి.నగర్.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలో భాగంగానే బువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నివాసంపై ఐటి అధికారులు దాడులకు దిగారని ఎమ్మెల్యే అనుచరులు ఆరోపిస్తున్నారు. ఆర్కెపురం గ్రీన్‌హిల్స్ కాలనీలోనే ఎమ్మెల్యే నివాసం వద్ద ఐటి అధికారులు దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అనుచరులు ఆయన నివాసం ముందు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం ఐదు గంటలకు ఐటీ అధికారులు దాడులు నిర్వహించి విచారణ పేరిట తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని వెంటనే బయటకు తీసుకువచ్చి తమకు చూపించాలని ఎమ్మెల్యే అనుచరులు డిమాండ్ చేశారు. తెల్లవారుజాము నుంచి ఐటి అధికారులు ఎమ్మెల్యే నివాసంలో తనిఖీలు చేపడుతుండగా లోపటికి వెళ్లిన అధికారులకు సంబంధించిన వివరాలు గానీ లోపట జరుగుతున్న తనిఖీలకు సంబంధించిన వివరాలు కానీ బయటకు రాలేదు.

పోలీసుల మోహరింపు...

ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి నివాసం వద్ద ఎమ్మెల్యే అనుచరులు ఆందోళనకు దిగడంతే పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. ఆందోళన జరుగుతున్న సమాచారం తెలిసిన పోలీసులు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు.

రద్దు చేసిన ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సును పునఃప్రారంభించాలి

నిజాం కళాశాల గేటు ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

సైఫాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల యాజమాన్యం ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సును రద్దు చేయడంతో విద్యార్థులు ఆగ్రహంతో కళాశాల గేటు ముందు బైఠాయించి ప్రిన్సిపల్, ఓయూ రిజిస్ట్రార్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఎబివిపి విద్యార్థులు మద్దతు పలికి, వారితోపాటు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎవిబిపి నాయకులు భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్న కెమిస్ట్రీ కోర్సును ఉద్దేశ్యపూర్వకంగా రద్దు చేయడం దారుణమన్నారు. ఈ కోర్సుకు వంద శాతం అడ్మిషన్‌లు ఉన్నప్పటికి నిధులు కొరత ఉందని, ఫ్యాకల్టీ లేరనే కుంటి సాకుతో ప్రిన్సిపల్ ఏకపక్షంగా కోర్సును రద్దు చేసి విద్యార్థులకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో చలో సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఎరు హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులకే టికెట్లు కెటాయించాలి: దేవుడు

కంటోన్మెంట్,జూన్ 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటూ, పార్టీలో పనిచేస్తున్న స్థానికులకు మాత్రమే టికెట్లు కెటాయించాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డి.బి.దేవేందర్ (దేవుడు) తెలిపారు. బుధవారం పికెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా నిలిచిందన్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికేతరులకు టికెట్లు కెటాయించడం వల్ల కాంగ్రెస్ ఓడిపోవడంతో పాటు గతంలో పోటీ చేసిన గజ్జెల కాంతం, శంకర్ రావ్, సర్వే సత్య నారాయణ వంటి వ్యక్తులు పార్టీని పట్టించుకోవడం లేదని, వారు నియోజకవర్గంలో ఏనాడు తిరగలేదని గుర్తు చేశారు.

రోగులకు పండ్లను అందచేస్తున్న ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, వైద్యులు

ఉస్మానియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

అఫ్జల్‌గంజ్,జూన్ 14ప్రభాతవార్త: తెలంగాణ అవతరణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధ వారం ఉస్మానియా ఆసుపత్రిలోని వివిధ వార్డులల్లో రోగులకు ఉచితంగా పండ్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి టి.హారీష్‌రావు పిలుపు మేరకు ఆసుపత్రిలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆసుపత్రిలోని పలు వార్డులలో ఉన్న రోగులకు పండ్లను పంపిణి చేసినట్లు వివరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యులు,నర్సింగ్ స్టాఫ్,ఆసుపత్రి ఉద్యోగులతో కలిసి ఆసుపత్రిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, పస్ట్ ఆర్.ఎం.ఓ డాక్టర్ శేషాద్రి,మహ్మద్‌రఫీ,వివిధ విభాగాల వైద్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోహత్య నిషేధిత చట్టంను కఠినంగా అమలు చేయాలి

భారతీయ గో వంశ రక్షణ సంవర్ధన పరిషత్ (గోరక్షా విభాగం, విశ్వహిందూ పరిషత్, తెలంగాణ) డిమాండ్

ధర్నా నుద్దేసించి ప్రసంగిస్తున్న స్వామీజీ సర్వేశ్వర శివయోగి

ధర్నాచౌక్, జూన్ 14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గోహత్య నిషేధిత చట్టంను కఠినంగా అమలు చేయాలని తెలంగాణ విశ్వహిందూ పరిషత్‌లోని గోరక్షా విభాగంకు చెందిన భారతీయ గో వంశ రక్షణ సంవర్ధన్ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో భారతీయ గో వంశ రక్షణ సంవర్ధన్ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు సంగారెడ్డి నుండి సర్వేశ్వర శివయోగి, వరంగల్ నుండి చైతన్య స్వామీజీ, కమలేషనంద మహారాజ్ , ఆనంద కుజర సరస్వతి, స్వామి స్థిత ప్రజ్ఞానంద, శేకర్‌స్వామి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టిత, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, మానవాళి ఆరోగ్య రక్షణకు ఆధారమైన గోమాతలను వధించి, మాంసాహారంగా ఉపయోగించటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గోవులను కాపాడేందుకు 1977లో ఏపీ ప్రొహిబిషన్ ఆఫ్ కౌ స్లాటర్ అండ్ యానిమల్ ప్రిజర్వేషన్ యాక్ట్ 1977ను అమలుచేస్తున్నప్పటికీ చట్ట విరుద్ధంగా విచ్చల విడిగా గోవధ జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధ శాలలను మూసివేయాలని, ఆక్రమనలో ఉన్న గోచర భూములను విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో గోశాలలను ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, దేవాదాయశాఖ పరిధిలోని అన్ని దేవాలయాలలో గోవులను పెంచాలని, గో ఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులకు తగిన ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గోమాంస ఎగుమతి నిరోధ సమితి అధ్యక్షులు జెస్‌రాజ్‌శ్రీమల్, బజరంగ్‌దళ్ కన్వీనర్ శివరాములు, గోరక్షసహప్రముక్ జి.రమేష్, విశ్వహిందూపరిషత్ కార్యదర్శి శాలివాహన పండరీనాథ్, గోరక్ష ప్రముఖ్ ఇనంపల్లి వెంకన్న, పిట్ల స్వామి. పగుడాకుల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

రక్తస్రావంతో మృతిచెందిన రవినాయక్

నిజాంపేట్, జూన్ 14 ప్రభాతవార్త: సెంట్రింగ్ పనులు చేస్తున్న ఓ కార్మికుడు ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌తో కిందపడి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల.. ప్రకారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన రవి నాయక్ (45) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే బాచుపల్లిలోని సాయి నగర్ వద్ద ఓ బిల్డింగ్‌లో సెంట్రింగ్ పనులు చేస్తుండగా పక్కన ఉన్న విద్యుత్ వైర్లు తగలడంతో షాక్‌కు గురై కిందపడి తీవ్ర రక్త స్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనపై బాచుపల్లి పోలీసులకు సమాచారం అందించగా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు గాంధీ ఆసుపత్రికి తరలించారు.

గాంధీ ఆసుపత్రిలో ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతోంది

గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు

సికింద్రాబాద్, జూన్ 14 ప్రభాతవార్తః సికింద్రాబాద్ గాంధీఆసుపత్రి రక్తదాన సేకరలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని గాంధీఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ సందర్భంగా గాంధీ ఆసుపత్రిలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా వైద్య సేవలు అందంజేస్తున్నట్లు తెలిపారు. లక్షల రూపాయలు ఖర్చుచేసి పొందే వైద్యాన్ని ఇక్కడ నిరుపేదలు కూడా ఉచితంగా పొందుతున్నారని తెలిపారు. 12 వందల పడకలు ఉండే గాంధీ ఆసుపత్రిలో రెండువేల పడకలకు పెంచినట్లు చెప్పారు. కోవిడ్ సమయంలో మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలు పొందినట్లు తెలిపారు. ప్రతినెల దాదాపు రూ. 150 కోట్ల విలువచేసే వైద్య సేవలు ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతినిత్యం వేలాధి మంది అత్భుతమైన చికిత్సను పొంది ఆరోగ్యవంతులుగా వెళుతున్నారని చెప్పారు. గాంధీఆసుపత్రి వైద్యం అంటే కార్పొరేట్ వైద్యంతో సమానమని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. చాలావరకు కార్పొరేట్ వైద్యశాలల్లో అందని అత్భుతమైన వైద్యాన్ని ఇక్కడ నిపుణులైన వైద్యులు అందిస్తున్నారని తెలిపారు. అంతకు ముందు గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో రక్తదానం చేయాలని ప్రజలను చైతన్యం చేయడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఇందులో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైద్యులు

దశాబ్ది ఉత్సవాలు.. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఘనంగా జరిపారు. ఉత్సవాలను పురస్కరించుకొని వైద్య బృందం ఆస్పత్రి ప్రాంగణంలో తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. ప్రవేశ మార్గాన్ని పూలతో అందంగా తీర్చిదిద్దారు. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావుతో పాటు వైద్యులు వార్డులలో తిరుగుతూ ఇన్ పెషెంట్‌గా ఉన్న రోగులందరికి పండ్లు పంపిణీ చేశారు. ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దడంలో తమవంతు పాత్రను నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు.

రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతం అవుతోంది

ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

'తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్'ను ప్రారంభిస్తున్న డాక్టర్ దిడ్డి సుధాకర్. చిత్రంలో రుద్రాక్ష మల్లేష్ తదితరులు

సైఫాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ వేగంగా విస్తరించడంతోపాటు తెలంగాణలో కూడా అద్భుతమైన బలోపేతం కనిపిస్తున్నదని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ స్పష్టం చేశారు. అవినీతి, నేరపూరిత, మతపరమైన స్వభావాలతో ప్రజలు విసిగిపోయి నిజాయితీ, ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనలతో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. ఆప్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఎఐటియుసి ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ మాజీ నాయకులు రుద్రాక్ష మల్లేష్ నేతృత్వంలో సలావుద్దీన్, ఆనంద్, ఎండి ఫరూక్, కృష్ణతోపాటు పలువురు నాయకులు సుధాకర్ సమక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధాకర్ వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన 'ఆప్ తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్'ను ప్రారంభించి మాట్లాడారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలు సామాన్య ప్రజలపై తీవ్రంగా ప్రభావాన్ని చూపాయని, ప్రజలు జీవించలేని స్థితికి నెట్టివేశాయన్నారు. ప్రస్తుతం రోజువారి జీవితం, జీవనోపాధిపై ఎక్కువగా శ్రద్ధ చూపుతూ ఢిల్లీలో వలే సుపరిపాలన కోరుకుంటున్నారని చెప్పారు. పంజాబ్‌లో జరిగిన ఎన్నికల్లో విజయంతోపాటు, కొన్ని రాష్ట్రాలలో ఎమ్మెల్యేలుగా గెలవడం, ఓట్లు శాతం పెరిగి ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ కమిటి కన్వీనర్లు జి.హరిచరణ్, ఎం.డి.మజీద్, పుట్టా పాండురంగయ్య, నాయకులు అఫ్జల్, జావేద్ షరీఫ్, ఫణిభూషన్, సోహైల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం : మంత్రి తలసాని

సికింద్రాబాద్ హారిహార కళాభవన్‌లో వైద్య ఆరోగ్య వేడుకల్లో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్,జూన్ 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వైద్య రంగంలో పిప్లవాత్మక మార్పులు సిఎం కేసిఆర్ తీసుకువచ్చారని రాష్ట్ర పశుసంవర్థక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం తెలంగాణ ఆవిర్భావం దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ హారిహార కళా భవన్‌లో నిర్వహించిన వైద్య, ఆరోగ్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లి,బిడ్డల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని న్యూట్రిషన్ కిట్ల పంపిణీతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు గణనీయంగా పెరిగాయన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. పేదల వద్దకే వైద్య సేవలు తీసుకెళ్లే విధంగా బస్తీ దావఖానలను ఏర్పాటు చేశామన్నారు. నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు రాను అని గతంలో అనే వారని, నేడే నేను పోత బిడ్డో అంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారి జె.వెంకటీ, గాంధీ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.జయక్రిష్ణ, ఎస్.పి.హెచ్.ఓ. రాజశ్రీ, డిప్యూటీ వైద్య అధికారి శ్రీనివాస్ రావ్ పాల్గొన్నారు.

వైభవంగా ఆషాడి త్రిరాత్రి మహోత్సవాలు

శ్రీ విఠలేశ్వర స్వామి,రుక్మిణీ విగ్రహాలు

చార్మినార్, జూన్ 14 ప్రభాతవార్త : పురానాపూల్ గల్బవీధిలోని శ్రీ విఠలేశ్వరస్వామి దేవాలయంలో జూన్ నెల 28,29,30 తేదీలలో ఆషాడి త్రిరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని దేవాలయం కమిటి చైర్మన్ పుస్తె శ్రీ కాంత్,అధ్యక్షులు ఎం.విష్ణుగౌడ్‌లు తెలిపారు. జూన్ నెల 28వ తేదీన మహా గణపతి పూజ,స్థాపిత మండప హోమములు,29వ తేదీన ప్రతిష్ట విగ్రహాలకు ప్రత్యేక అభిషేకం,కుంకుమార్చన,మంగళ హారతి,30వ తేదీన శ్రీ రుక్మిణీ సమేత విఠలేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం,అన్న ప్రసాద వితరణ,రాత్రి 7 గంటలకు ఉత్సవ విగ్రహాల పల్లకి సేవా శోభాయాత్ర తదితర కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని చైర్మన్ పుస్తె శ్రీ కాంత్,అధ్యక్షులు ఎం.విష్ణుగౌడ్‌లు కోరారు.

నాలుగు రోజులపాటు 22 ఎంఎంటిఎస్ రైళ్ల సేవలు రద్దు

హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త: హైదరాబాద్ -సికింద్రాబాద్ నగరాల మధ్య సేవలు అందించే 22ఎంఎంటిఎస్ రైళ్లను రెండు నుంచి నాలుగు రోజులపాటు రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఓప్రకటనలో తెలిపింది. నిర్వాహణ పనుల కారణంగా ఈనెల 14,15 తేదీల్లో కొన్ని రైళ్లు , 14నుంచి 17వరకు మరికొన్ని రైళ్లు రద్దు చేసినట్లు వెల్లడించింది. లింగపల్లి -హైదరాబాద్, ఉందానగర్ -లింగంపల్లి, లింగంపల్లి -ఫలక్‌నుమా, రామచంద్రాపురం -ఫలక్‌నుమా మార్గాల్లో రైళ్లను రద్దు చేసినట్లు తెలిపింది.

సంక్షేమ సంఘాలతో కాలనీల అభివృద్ధి : ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ఎమ్మెల్సీ రాజుతో సంక్షేమ సంఘం సభ్యులు

దుండిగల్, జూన్ 14 ప్రభాతవార్త : రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి ఎపిహెచ్‌బి కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి తోడ్పాటునందించాలని సూచించారు. కాలనీ అభివృద్ధి తనవంతు సహాకారం అందిస్తానన్నారు. నూతన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు సాయికిరణ్, కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి షేక్‌శ్రీనుబాష, సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడిని కలిసిన టిటిడిపి అధికార ప్రతినిధి డాక్టర్.ఎ.ఎస్.రావు

బేగంబజార్,జూన్ 14ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పర్యటన నిమిత్తం హైదరాబాద్ నగరానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి గోషామహల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.ఎస్‌రావు కలిశారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు.త్వరలో జరుగునున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి మొదటి అసెంబ్లీ టిక్కెట్‌ను తనకు ఇస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు.త్వరలోనే గోషామహల్ నియోజకవర్గంలో టిడిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభి,పార్టీ కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు తెలిపారు.చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.

వైద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: దానం నాగేందర్

ఖైరతాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వైద్య, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో ఆరోగ్య భద్రతపై మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడారు. ప్రధానంగా నివాసం ఉంటున్న ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సేవా సంఘాల వారు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు దానంకు ఘన స్వాగతం పలికారు.

రక్త దానం చేసి ప్రాణాలు కాపాడుతున్న రక్త దాతలకు ఘన సత్కారం

బేగంపేట జూన్ 14,ప్రభాతవార్త : ఆపద సమయాలలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలను సికింద్రాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రి ఘనంగా సత్కరించింది. బుధవారం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.రక్తదానం చేస్తున్న వారి మనసు చాలా గొప్పదని,ఎలాంటి బంధాలు చూడకుండా ఆపద సమయాల్లో విలువైన రక్తాన్ని దానం చేసి ఎంతో మంది ప్రాణాలు నిలబెడుతున్నారని రక్తదాతలను పలువురు కొనియాడారు. ఇప్పుడు జరుగుతున్న రక్తదానం మరింత మంది యువత ఆదర్శంగా ముందుకు వచ్చేలా చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేసారు.రక్తదానం చేయడం వల్ల ఇంకొకరికి జీవితాన్ని ఇస్తున్నామని,అది ఎంతో గర్వంగా ఉంటుందన్నారు.18నుంచి 60వయస్సు ఉంది.45కిలోల పైన బరువు ఉన్న ఒక మంచి ఆరోగ్యకరమైన వ్యక్తి 450మి.లీ వరకు రక్తదానం చేయవచ్చని, పురుషులు 3నెలల కొకసారి రక్తదానం చేయవచ్చు. మహిళలు 4 నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చున్నారు.

బిజెపిని మరింత బలోపేతం చేస్తాం : ఆదం విజయ్

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదం విజయ్ కుమార్,రవిప్రసాద్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి

అడ్డగుట్ట,జూన్ 14 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఆదం విజయ్‌కుమార్,రవిప్రకాశ్ గౌడ్‌లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, ఆదం విజయకుమార్, రవిప్రసాద్‌గౌడ్ మర్యాదపూర్వకంగా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అదం విజయ్ మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా రాష్ట్రంలో,గ్రేటర్‌లో బిజెపిని పటిష్టం చేసేందుకు ఛాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దత్తూ, ఆకుల సంపత్,శ్యామ్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బిజెపి మరింత బలపడుతుంది : పరశరామ్

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరశరామ్, భానుక మల్లికార్జున్‌లను సన్మానిస్తున్న కంటోన్మెంట్ బిజెపి నేతలు

కంటోన్మెంట్, జూన్ 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఏ.పరశరామ్, భానుక మల్లికార్జున్‌లకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ కమిటీలో అవకాశం కల్పించినందుకు కంటోన్మెంట్ బిజెపి నేతలు సం తోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వారికి శాలు వకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భం గా పరశరామ్,భానుక మల్లికార్జున్‌లు మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో బిజెపి పార్టీని పటిష్టం చేసేందుకు ఛాయశక్తుల కృషి చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్‌లో కాషాయం జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి : కొంతం దీపిక

కంటోన్మెంట్,జూన్ 14 ప్రభాతవార్త: కష్టాల్లో, ఆపదలో ఉన్న వారిని ఆధుకోవడం మంచిదని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. వెస్ట్ మారేడ్‌పల్లి ఎల్.శంకర్ నగర్‌లో నివాసం ఉంటున్న శివా అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పోరేటర్ బుధవారం ఆ కుటుంబాన్ని కార్పోరేటర్ పరామర్శించి నిత్యవసర సరుకులు అందజేశారు.

శాంతి మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

చార్మినార్ ఇన్‌స్పెక్టర్ కోటయ్యను సన్మానిస్తున్న టిపిసిసి కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

చార్మినార్, జూన్ 14 ప్రభాతవార్త : శాంతి మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.కోటయ్య అన్నారు.చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.కోటయ్యను బుధవారం ఘాన్సీబజార్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు కలిసి శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కోటయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ శాంతి,మత సామరస్యం కోసం పాటు పడాలని కోరారు.టిపిసిసి కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి,సయ్యద్ అబ్దుల్ వాజిద్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బలాల నుంచి ఉత్తమసేవా అవార్డును అందుకుంటున్న మలక్‌పేట ఏరియా ఆసుపత్రి ఫార్మాసిస్టు వీరేష్‌బాబు

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

రాంగోపాల్‌పేట డివిజన్ కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

పాన్‌బజార్ వార్డు ఆఫీసు వద్ద జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

బేగంపేట జూన్ 14,ప్రభాతవార్త : డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. బుధవారం డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా సుచిత్రా శ్రీకాంత్ మాట్లాడు తూ పాన్‌బజార్ వార్డు ఆఫీసు వద్ద జరుగుతున్న రోడ్డు పనులను వేగంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. డ్రైనేజీ,వాటర్ పైప్‌లైన్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వాటర్ వర్క్స్ మేనేజర్ సురేష్ కు సూచించారు.రోచా బజార్ వెనుకాల ఉన్న ప్రభుత్వ పాఠశాలను వార్డు ఆఫీసుగా మారుస్తున్న పనులను ఆమె మున్సిపల్ అధికారులు ఈ ఈ సుదర్శన్, డీ ఈ సంతోషలతో కల్సి పరిశీలించి నిర్మా ణంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు.పాన్ బజార్ బస్తీలో చెత్తను తొలగించడం లేదని కార్పోరేటర్ దృష్టికి తీసుకు రావడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించిన కార్పోరేటర్ అక్కడి నుంచి అధికారులతో మాట్లాడి వెంటనే చెత్తను తొలగించాలని ఆదేశించారు. నల్లగుట్ట,పార్సి కాంపౌండ్ మెక్కళ్లాం గ్రౌండ్ ముందు డ్రైనేజీ ,వర్షపు నీరు రోడ్డుపై నిలుస్తుందని స్థానిక మహిళ తన దృష్టికి తీసుకు వచ్చిందని,వెంటనే అక్కడ నీరు నిల్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ వెంట బీజేపీ సీనియర్ నాయకులు చీరె సత్యనారాయణ (శ్రీకాంత్) మనోజ్,సాయి,నిర్మల, అనురాధ,జయ,స్వప్న,విజయ,కోమల్,అనంద్ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లు, నాలా క్లీనింగ్ సిబ్బందిని సత్కరించిన టీఎన్ శ్రీనివాస్

బేగంపేట జూన్ 14,ప్రభాతవార్త : పారిశుధ్య కార్మికులు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ సమాజానికి సేవలు అందిస్తుంటారని, బోయిన్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్ అన్నారు.తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం కంటోన్మెంట్ వార్డు 2 లో టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు (స్వీపర్లు),నాలా క్లీనింగ్ సిబ్బందిని టీ ఎన్ శ్రీనివాస్ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తమ కుటుంబాలను విడిచి పెట్టి ప్రతిరోజు తెల్లవారే సరికల్లా రోడ్లపై చెత్తను తొలగిస్తుంటారని,అలాగే నాలా క్లీనింగ్ సిబ్బంది ఎన్నో ఇబ్బందులు పడుతూ నాలాలోకి దిగి మురుగు,మట్టిని తొలగిస్తూ ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతారని,వారి సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శ్యాంరెడ్డి,వాహబ్,నర్సింహ,దఫేదార్ సూరి,మహేష్ పాల్గొన్నారు.

ఫీవర్ ఆసుపత్రిలో ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

డాక్టర్ శంకర్‌ను సత్కరిస్తున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నల్లకుంట లోని ఫీవర్ హాస్పటల్‌లో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి పాల్గొని హాస్పటల్ సూపరిటెండెంట్ డాక్టర్ శంకర్, ఆర్ఎం, హెడ్ నర్సు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. హాస్పటల్‌కు వీల్‌ఛైర్స్‌ను బహుకరించారు. వారు రోగులకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్ఓ సుశీలారెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితరెడ్డి, యువ నాయకులు నాగేష్‌గౌడ్, మురళీకృష్ణ, ఉద్యమ నాయకులు జీవన్‌గౌడ్, బోయి వెంకటరమణ, కోట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

గన్‌ఫౌండ్రి,జూన్ 14ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో బుధవారం టిఎన్‌జిఓ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేకంగా మహిళా ఉద్యోగుల కోసం క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో పెద్ద ఎత్తున్న మహిళా ఉద్యోగులు పాల్గొని విజయ వంతం చేశారు.ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత మహిళా ఉద్యోగులకు రక రకాల క్యాన్సర్ల గురించి వివరించారు.వాటిని ఎలా గుర్తించాలని, తెలిపారు.వందలాది మంది మహిళా ఉద్యోగులకు స్కీనింగ్ టెస్టులు,చేసి వారికి తగు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నులశాఖ కమీషనర్ నీతూప్రసాద్, క్యాన్సర్ ఆసుపత్రి డాక్టర్ ట్వింకిల్ జాన్,డి.ఐ.జి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్సు అధికారిణి, సుబాషిణి, వసుందర, జాయింట్ డెరెక్టర్ వల్లి సుబ్బలక్ష్మి,డిస్ట్రిక్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ అండ్‌స్టాంపు సీమా ముజీబ్,జానకి,సుజాతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు సంఘం తరుపున పలు కార్య క్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్,వరద రాజు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్, డిగ్రీ, పిజీ కోర్సుల్లో అడ్మిషన్లు

ఉచిత విద్యా కోసం అడ్మిషన్లు అందచేస్తున్న చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్, జూన్ 14 ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్, డిగ్రీ,పిజి కోర్సుల్లో అడ్మిషన్లు గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందచేశారు.విద్యాశాఖ ఫలితాల తరువాత మొదటి, రెండవ,మూడ ధపా కూడా ఉచితంగా విద్యను అందించేం దుకుగాను ఇంటర్, డిగ్రీ,పిజి విద్యార్థినీ,విద్యార్థులకు ధరఖాస్తులను అందచేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు,గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.చుడీబజార్, జుమ్మెరాత్‌బజార్, టక్కర్‌వాడి, లాల్‌భవన్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఉచితంగా ఎలాంటి ఫీజు లేకుండా విద్యను అందించడం జరుగుతుందన్నారు.

తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలి

తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి నాయకులు డిమాండ్

ధర్నాచౌక్, జూన్ 14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోయాయని, తక్షణమే న్యాయవాదుల రక్షణకై ప్రత్యేక చట్టం చేయాలని తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టీఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్యఅతిధిగా తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ 1961లో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేసిన చట్టంలో న్యాయవాదుల రక్షణ లేదని గుర్తు చేశారు. అస్పృశ్యత మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం చేయటం వల్లనే దళితులపై దాడులు తగ్గాయని, అదే విధంగా న్యాయం కోసం ఒక వర్గం పక్షాన వాదించే న్యాయవాదులు మరో వర్గంకు శత్రువులయి, వారి వల్ల దాడులకు గురవుతూ ఉన్నారు కాబట్టి న్యాయవాదుల రక్షణకు కూడా అటువంటి పటిష్టమైన చట్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. న్యాయవాదులు దేశంలో ఎక్కడైనా ప్రాక్టీస్ చేసుకునే అవకాశం ఉంది కాబట్టి, ఆల్ ఇండియా ప్రొఫీషనల్ ప్రొటెక్షన్ యాక్ట్ అనేది ఒకటి తయారు చేసి, నాన్‌బెయిలబుల్ చట్టం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది శ్రీనివాసయాదవ్, టీఎన్ఎస్ఎస్ నాయకులు ఎం.అశోక్‌కుమార్, ఏ.సత్యనారాయణ, ఎం.డి.హైమద్‌పాషా, రాకేష్‌కులకర్ని, దేవేందర్, పి.చంద్రశేఖర్, రాజేష్‌కులకర్ని మరియు వివిధ కోర్టులనుండి వచ్చిన న్యాయవాదులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

కొంపల్లి, జూన్14 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి నుంచి కొంపల్లి సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ విస్తరణలో భాగంగా సెయింట్ మేరీ కళాశాల వద్ద గత కొన్ని రోజుల క్రితం డ్రైనేజీ పనుల కోసం తవ్వకాలు చేసి రెండు వైపులా ఒకే రోడ్డులో వెళ్ళే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇబ్బందులు పడవలసి వస్తుందని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రాకపోకల సమయంలో ఏర్పడే వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యంతో సమీపంలోని స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిరోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

నారాయణ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ అధ్యక్షుడు వెంకటేష్

నిజాంపేట్, జూన్14 ప్రభాతవార్త: విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మంగళవారం డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలల ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయని, కార్పొరేట్ కళాశాలలు ఒకరిని మించి మరొకరు ఎదగడానికి విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డాడు. బాచుపల్లి నారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న రాగుల వంశిత వారం రోజులు కాకముందే ఒత్తిడికిలోనై మరణించిందని, ఆమె కుటుంబానికి కళాశాల యాజమాన్యం 20లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాడు. అంతేకాకుండా విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యం చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేసి వారిపై ఒత్తిడిని పెంచుతున్న కళాశాలలను గుర్తించి వాటి గుర్తింపు ను రద్దు చేయాలన్నాడు.

భక్తుల కోరికలను తీరుస్తున్న అమ్మవారికి

దివ్యమైన దేవాలయంను నిర్మిస్తున్నాం

హైదర్షాకోట్‌లో నూతనంగా నిర్మిస్తున్న గాలిపోచమ్మ ఆలయ పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నార్సింగి, జూన్ 14 ప్రభాతవార్త : హైదర్షాకోట గ్రామ ప్రజలంతా భక్తితో కొలిచే గాలి పోచమ్మ ఆలయ పునర్ నిర్మాణ పనులను బుధవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కొలిచిన వారికి కొంగు బంగారంగా ఉంటూ, భక్తుల కోరికలను తీరుస్తున్న అమ్మవారికి దివ్యమైన దేవాలయంను నిర్మిస్తున్నామని వివరించారు. పుర ప్రముఖులు, దాతల సహకారంతో ఈ ఆలయం నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. హైదర్షాకోట్ గ్రామంలోని ప్రజలు, వ్యాపారులు, పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు తమకు తోచినంత ఆర్థిక సహాయం చేసి తరతరాల వరకు నిలిచిపోయే భవ్యమందిర నిర్మాణంలో భాగస్వాములు కావాలని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రూ.10.వేలు మొదలుకొని రూ.లక్ష వరకు అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం దాతలు విరాళాలు అందించారని, వారందరి కుటుంబ సభ్యులపై అమ్మవారి చల్లని చూపుండాలని వేడుకుంటున్నామన్నారు. మంగళ,బుధ వారాలలో మాజీ సర్పంచ్ ఈదమ్మగారి నర్సిహ్మారెడ్డి రూ.లక్ష, కడారి పెంటారెడ్డి రూ.51,116 ఇవ్వడం జరిగిందని తెలిపారు. దాతలిచ్చిన విరాళాలను ఎప్పటికప్పుడు పుర ప్రముఖుల సమక్షంలోనే ప్రకటిస్తూ, సామాగ్రిని తీసుకురావడం జరుగుతుందని, పూర్తి పారదర్శకతతో విరాళాల ప్రకటనలు వివరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు లక్ష్మారెడ్డి, కుమార్ యాదవ్, రాంరెడ్డి, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కావలి గణేష్ దాతృత్వం

వధువుకు పుస్తెమట్టెలు అందజేస్తున్న మాజీ సర్పంచ్ కావలి గణేష్

దుండిగల్, జూన్ 14 ప్రభాతవార్త : మండలం సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ తన మంచి మనసును చాటుకొని నలుగురి ఆదర్శంగా నిలుస్తున్నారు. దుండిగల్ మున్సిపాలిటీ ఐదవ వార్డుకు చెందిన నిరుడు రాజమణి, శంకరయ్య దంపతుల కుమార్తెకు వివాహం నిశ్చయమైంది. శంకరయ్యది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ గణేష్ తనవంతు సాయంగా పుస్తెమట్టెలు చేయించి బుధవారం వారి ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈసందర్భంగా శంకరయ్య కుటుంబసభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, కుమ్మరి సదానంద్, దారసింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మాతా మహంకాళి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో మాతా మహంకాళీ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూన్ 14 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో బుధవారం మాతా మహంకాళీ విగ్రహ ప్రతిష్టాపనోత్సవం వైభవంగా కొనసాగింది. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు, భక్త జనుల జయ జయ ధ్వనుల మధ్య జరిగిన వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయన్నారు. ప్రతీ ఒక్కరూ దైవ దర్శనంను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని, మనలో పాజిటివ్ ఎనర్జీని పెంచుతాయన్నారు. పెద్దలంతా దేవాలయాలకు వెళ్లాలని, తమ బిడ్డలను ఆలయాలకు తీసుకెళ్లి మన సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలని సూచించారు. ఉత్సవాలు, పండగలు మన సంస్కృతిని భావి తరాలకు అందిచేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. నమ్మి కొలిచిన వారికి కొంగు బంగారంగా మారిన మాతా మహంకాళికి ఏటేటా భక్తజనం పెరుగుతుండడం శుభ పరిణామమన్నారు. ముఖ్యంగా యువతరం ఆధ్యాత్మికత వైపుకు మరలుతుండడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్షాకోట్ సహకార సంఘం అధ్యక్షులు రాందాస్ ముదిరాజ్, బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, పుర ప్రముఖులు, భక్తజనులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుంటుంది

ఓల్డ్ సుల్తాన్‌నగర్‌లో శివరేజ్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, జూన్ 14, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎపుడు ముందుంటుందని హైదారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బుదవారం ఎర్రగడ్డ ఓల్డ్ సుల్తాన్‌నగర్‌లో రూ.28.50లక్షల వ్యయంతో శివరేజ్ పైప్‌లైన్ పనులకు, చత్రపతి శివాజి నగర్‌లో రూ.16.75లక్షల వ్యయంతో శివరేజ్ పైప్‌లైన్ పనులకు, ఆనంద్‌నగర్‌లో రూ.8.60లక్షల వ్యయంతో శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు నిదులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి బస్తీల కాలనీలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మహ్మద్ షరీఫ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, గంటా మల్లేష్, బాలకృష్ణ, సంతోష్ గౌడ్, చందు, నవీన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని బోరబండ సైట్ 3లోని జయశంకర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా హైదరాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల పక్ష పాతి అనీ ఏపథకం ప్రవేశపెట్టిన పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెడుతున్నారని పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వైద్యం వారికి అందుబాటులో ఉండాలని 9వందల కోట్ల రూపాయలతో వెయ్యిపడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎర్రగడ్డలో నిర్మిస్తున్నారని అన్నారు. బస్తీల ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి న్యూట్రిషన్ కిట్స్‌ను ప్రారంభించి గర్భినీ స్త్రీలకు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్పీహెచ్ఓ అనురాధ, కార్పోరేటర్‌లు రాజ్‌కుమార్ పటేల్, దేదిప్యరావు, సిఎన్‌రెడ్డి, నాయకులు విజయ్‌సింహా, సిరాజ్, షరీఫ్, సంతోష్, తదతరులు పాల్గొన్నారు.

మెట్రోస్టేషన్‌లో రక్తదాన శిబిరం

మెట్రోస్టేషన్‌లో రక్తదానం చేస్తున్న ప్రయాణికులు

హైదరాబాద్, జూన్ 14,ప్రభాతవార్త: ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేషస్పందన వచ్చింది. ఆస్టర్‌ప్రైమ్ సిఎస్ఆర్ విభాగమైన ఆస్టర్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఓత్సాహికులైన మెట్రోరైల్ ప్రయాణికులు, వాలంటర్స్ 80మందికి పైగా రక్తదానం చేశారు. అదేవిధంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన శిభిరంలో కార్పొరేట్ కంపెనీలకు చెందిన ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ కె.అనిల్ రాజ్ మాట్లాడుతూ రక్తదానం ఎంతో సురక్షితమైనదని, ఎలాంటి అనారోగ్య సమస్యలకు దాని తీయదనన్నారు. ఒకవ్యక్తి నుంచి సేకరించిన రక్తాన్ని ఖచ్చితంగా ముగ్గురు ప్రాణాలకు కాపాడుతుందని అందుచేత ఎలాంటి అపోహలు లేకుండా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిబ్బంది మధు, రమేష్, శృతిలతోపాటు పారా మెడికల్,నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లవి సామాజిక ఆత్మీయ బాంధవి

చిక్కడపల్లి, జూన్ 14 ప్రభాతవార్త: ప్రభుత్వ ఉన్నత పదవిలో ఉన్నా సామాజిక సేవలో ఆత్మీయ బాంధవిగా మన్ననలందుకున్న 'విజయ బాంధవి' చిన్న వయస్సులో లోకాన్ని వదలి పోవటం బాధాకరమని ప్రముఖులు బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అన్నారు.

విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర

పరిపాలనా భవనం ముందు మాట్లాడుతున్న జ్ఞానేశ్వర్

తార్నాక, జూన్ 14 ప్రభాతవార్త: విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఓ.యూ ఎన్జీవోస్ అధ్యక్షులు బియాని జ్ఞానేశ్వర్ ఆరోపించారు. బుధవారం ఓ.యూ పరిపాలనా భవనం ముందు డిమాండ్ డే కార్యక్రమాన్ని అఖిల భారత విశ్వవిద్యాలయా ఉద్యోగుల సంఘం(ఏఐయూఈసీ), తెలంగాణ విశ్వవిద్యాలయ భోదనేతర ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంటియా, ఎన్జీవోస్ ఓ.యూ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను సాధించుకుట కోసం ఆందోళనలను చేయబోతున్నామని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 16 యూనివర్సిటీలల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి పాత పద్దతినే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు ఉద్యోగ సంఘాల నాయకులు శివ శంకర్, నాగారాజారావు, విజయ్‌కుమార్, శంకర్ నాయక్, అశోక్, శంకరయ్య, అక్బర్ బేగ్, జలీల్, భీమయ్య, హైమావతి, సుధ, అరుణ, వరలక్ష్మి, పద్మావతి, సునిల్, రాజేష్, గోపాల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

యువతుల ఆలోచనలు, కంటోన్మెంట్ అభివృద్ధి గురించి తెలుసుకునేందుకే షీటాక్స్

తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిషాంక్

వార్డు 3 అన్నానగర్ లో నిర్వహించిన షీ టాక్స్ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిషాంక్

బేగంపేట జూన్ 14, ప్రభాతవార్త : నేడు అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా మహిళలు, ముఖ్యంగా యువతులు దూసుకొని వెళుతున్నారని, వారి ఆలోచనలను తెలుసుకుని తద్వారా కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టాల్సి న కార్యక్రమాలపై చర్చించేందుకే షీటాక్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిషాంక్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో ఆయన షీటాక్స్ కార్యక్రమాన్ని చేపట్టి యువతులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, ఆలోచనలను పంచుకుంటున్నారు. వారు ప్రధానంగా ఎదుర్కొనే సమస్యలు, వారికి ఉపాధి ఏయే రంగాల్లో బావుంటుంది. నియోజకవర్గం పరిధిలో ఎలాంటి ఉపాధి అవకాశాలు కోరుకుంటున్నారు వంటి పలు అభిప్రాయాలను క్రిషాంక్ వారి నుంచి తెలుసుకుంటున్నారు. ఇటీవల ప్రారంభించిన ఈ కార్యక్రమానికి యువతుల నుంచి స్పందన బాగా వస్తుండటంతో అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. బుధవారం అన్నానగర్ వార్డు3 లో షీటాక్స్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువతుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అఖిల, రేణుక, స్వాతి, గౌతమి, హారిక, మీనా, దివ్య, ఆశ, శ్రీలత, శివాని పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జూన్ 14 ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బ్రహ్మంగారి దేవాలయం వద్ద, ఈదమ్మ దేవాలయం, లక్ష్మమ్మ పార్కు వద్ద రూ.10.50లక్షల వ్యయంలో నిర్మించతలపెట్టిన మంచినీటి పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ సునీతా ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌బోర్డు డీజీఎం మోహన్‌రాజ్, మేనేజర్ శివ, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్, నేతలు ఖదీర్, బొట్టు శ్రీను, టైలర్ శ్రీను, పరుశురామ్ యాదవ్, అనూరాధ, శోభ, మేరీ, సంధ్య, నవీన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తా చెదారంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతారు

చెత్తాచెదారాన్ని తొలగించాలని మున్సిపల్ అధికారులను కోరుతున్న కార్పొరేటర్

హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: ఎప్పటికప్పుడు జిహెచ్ఎంసి సిబ్బంది చెత్తాచేదారాన్ని తీసివేయకపోవడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతారని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆమె జిహెచ్ఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం తెలుగు అకాడమి ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలంలో చెత్తా పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కాగా బుధవారం ఆమె అక్కడికివెళ్ళి వెంటనే మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి చెత్తా చెదారాన్ని తొలగించాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్‌గౌడ్, నగర నాయకులు మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జులై, ఆగస్టు మాసాల్లో ఆందోళనలు

సైఫాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై, ఆగస్టు మాసాల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు తెలిపాయి.

వృద్ధ మహిళలను హింసించడం చట్టపరమైన నేరం

అర్జున అవార్డుగ్రహీత జెజె.శోభ

హెల్పేజ్ ఇండియా జాతీయ నివేదిక-2023ను ఆవిష్కరిస్తున్న అర్జున అవార్డుగ్రహీత శోభ

చిక్కడపల్లి, జూన్ 14ప్రభాతవార్త: వృద్ధమహిళలను హింసించడం చట్టపరమైన నేరమని వక్తలు పేర్కొన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రపంచ వయోవృద్ధుల దుర్భాష నివారణ దినోత్సవ సందర్భంగా హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో 'వృద్ధాప్య మహిళలు అదృశ్యంగా లేదా అధికారం పొందారా? అంశంపై జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమం జరిగింది. వృద్ధాప్య విధానంలో లింగ-ఆధారిత హింస, అడ్రస్సింగ్, తక్కువ, సాక్ష్యం ఆధారంగా-ప్రతిస్పందనలు' అంశంపై ప్రసంగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పేజ్ ఇండియా జాతీయ నివేదిక-2023ను 'మహిళలు-వృద్ధాప్యం' పేరుతో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ క్రీడాకారిణి, అర్జున అవార్డుగ్రహీత జెజె.శోభ విడుదల చేశారు. నిర్వాహక సంస్థ జాయింట్ డైరెక్టర్, తెలంగాణ, ఏపి యాక్టింగ్ ఇంచార్జ్ వి.యెతేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శోభ ప్రసంగిస్తూ కొడుకు, కోడలు ప్రధానంగా వృద్దులను హింసిస్తున్న వారిగా ఉన్నారని, తల్లులను మాత్రమే ఎక్కువగా ఇంటి నుంచి బయటకు పంపించి వేయడం బాధాకరమన్నారు.

ఉత్తమ సేవా పత్రము అందుకున్న శివకుమార్

హరిహర కళాభవన్‌లో హైదరాబాద్ జిల్లా డిఎంఅండ్ హెచ్ఓ చేతుల మీదుగా ఉత్తమ సేవా పత్రమును అందుకుంటున్న సరోజినీదేవి కంటి ఆసుపత్రి డిఇఓ శివకుమార్

నార్సింగి, జూన్ 14 ప్రభాతవార్త : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఆరోగ్య దినోత్సవ" దినోత్సవ వేడుకల్లో సరోజినిదేవి కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి "ఉత్తమ సేవా పత్రములు" అందించి అభినందించారు. హైదరాబాద్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకట్ చేతుల మీదుగా ఈ అవార్డులు అందజేశారు. సరోజినిదేవి కంటి ఆసుపత్రికి చెందిన ఆప్థాల్మజిస్ట్ డాక్టర్ పద్మప్రభ, డాక్టర్ జి.వసంత అసిస్టెంట్ ప్రొఫెసర్, సిస్టర్ సుధారాణి ఓటి ఇంచార్జి, కె.నాగ కుమారి ఫార్మసిస్టు, డిఇఓ శివకుమార్‌లు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ మాకు అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో పూర్తి చేస్తున్నామని, మా సేవలను గుర్తించి వైద్య శాఖ ఉన్నత అధికారులు ఉత్తమ సేవ అవార్డులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డులు మా బాధ్యతను మరింత పెంచాయని, మమ్ములను ప్రోత్సహిస్తున్న ఉన్నతాధికారులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని స్పష్టం చేశారు.

స్వర్ణకార సంఘం హైదరాబాద్ జిల్లాకు ఎన్నికలు నిర్వహించాలని తీర్మానం

శ్రీహరిచారిని సత్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

సైఫాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం హైదరాబాద్ జిల్లా సంఘం బుధవారం బిసిసిసిలో సమావేశమై హైదరాబాద్ జిల్లా స్వర్ణకార సంఘానికి ఎన్నికలను నిర్వహించాలని తీర్మానించింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి బోడ్డుపల్లి రవిప్రశాంతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవచారి పాల్గొన్నారు. పై తీర్మానాన్ని హైదరాబాద్ జల్లాలోని వివిధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొని ఎన్నికలు జరపాలని బలపరచడం జరిగింది. ఎన్నికల కన్వీనర్‌గా ముటుకులోజు శ్రీహరిచారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నాయకులు రామదాసు లక్ష్మణాచారి, రాగిఫణి సతీష్‌కుమార్; దుబ్బాక కిషన్‌రావు, రత్నామాచారి, పోతులూరిచారి, మనగంటి సతీష్‌చారి, ఎ.కే.నర్సింహాచారి, భిష్మచారి పేరికేటి పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణను సత్కరిస్తున్న కౌన్సిలర్లు

దుండిగల్, జూన్ 14 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదరార్‌పల్లిలోని శ్రీసాయినాథ ఆలయం, శివాలయంలో స్వామి వార్లను బుధవారం చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ దంపతులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమదైనందిన జీవనంలో భగవంతుని సేవకు సమయం కేటాయించాలన్నారు. ఆలయాలో సందర్శన, దైవ చింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు సత్యనారాయణ, భరత్‌కుమార్, ఫ్లోర్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు తిరుమలేష్, మల్లేష్, సద్దాం, జనార్ధన్, హారీష్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన చైర్‌పర్సన్.. గ్రీన్‌ఇండియా చాలెంజ్‌లో భాగంగా చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి కాపాడుకున్నప్పుడే తగిన ఫలితాలు దక్కుతాయని తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు, నాయకులు, కార్యాలయం సిబ్బంది ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య మహిళా : మంత్రి తలసాని

పాన్‌బజార్ లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట జూన్ 14,ప్రభాతవార్త : మహిళల ఆరోగ్య సంరక్షణ ను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని తెలంగాణా ప్రభుత్వం ప్రారంభించిందని, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ పాన్ బజార్ లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మంత్రి తలసాని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్ గౌడ్ లతో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఇంట్లో నైనా మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలో 8ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 బస్తీ దవాఖానాలలో ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద 57రకాల పరిక్షలు నిర్వహిస్తారని చెప్పారు. షుగర్, బీపీ, క్యాన్సర్, సంతాన సమస్యలు, అంటు వ్యాధులు వంటి ప్రధానంగా మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరిక్షలు నిర్వహించి అవసరమైన వైద్యం సలహాలు అందిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో ప్రభుత్వ హస్పిటల్స్ ను ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని, అనేక వైద్య సేవలు, పరిక్షలు ఉచితంగా అందిస్తున్న విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్ గౌడ్, ఎస్పీహెచ్ఓ రాజశ్రీ, హస్పిటల్ వైద్యాధికారి శృతి తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ **I, SANGITA DEVI,** R/o.H.No. 5-1-147,Jambagh, Hyd-500095, changed my name as **SANGEETA DEVI** W/o.BHAL SINGH RAJPUROHIT.

(Ro.No.6119453)

గమనిక

